# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 06.09.2025 | 24 క్యారెట్లు 10,762.00 | కిలో వెండి 1,36,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:249

www.vishalabharati.com


## భవన నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి



2 లో



# నేను మళ్లీ సీఎం ఐతా..!

- గురుపూజోత్సవంలో సీఎం రేవంత్
- విద్యా శాఖనునా దగ్గర పెట్టుకున్నా
- పేద పిల్లలు బాగుపడుతున్నారు
- విద్యాశాఖ బాడుపడుతుంది
- సమస్యలు అర్థం చేసుకుంటున్నా
- పదేళ్లలో విద్యా శాఖ అస్తవ్యస్తం
- 2017 నుంచి నియామకాలు జరగలేదు
- టీచర్లు అంటే ఒక కుటుంబ పెద్ద

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ముఖ్యమంత్రులు చాలా మంది రెవెన్యూ, ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖలని వారి దగ్గర పెట్టుకుంటారు ..కానీ తాను విద్యా శాఖనునా దగ్గర పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండో సారి గెలవడానికి విద్యా సంస్కరణలే కారణం అని..తాను కూడా విద్యా సంస్కరణలు అమలు చేసి.. రెండో సారి గెలవాలన్న స్వార్థంతోనే విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నాన్నారు. నేను ఉంటే విద్యా శాఖ బాగుపడుతుందనో, పేద పిల్లలు బాగుపడుతారనో కొందరు నాపై విమర్శలు చేస్తున్నారని.. విద్యా శాఖ ఇంకెవరికైనా ఇవ్వాలని విమర్శిస్తున్నారన్నారు. విద్యా శాఖలో సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా .. పదేళ్లలో విద్యా శాఖ అస్తవ్యస్తమైందన్నారు.

2 లో



## ఆడబిడ్డలకు దసరా కానుక

- బతుకమ్మ వేడుక తెలంగాణకే హైలెట్
- దసరా కూడా పెద్ద పండుగ
- సొంత ఊళ్లకు చేరుకుంటారు
- ఆడబిడ్డ కొత్త చీర కట్టుకుంటుంది
- బతుకమ్మకు ఉచితంగా చీరలు
- కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు సిద్ధం
- రూ.1600 విలువ చేసే చీర

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో దసరా పెద్ద పండుగకాగా.. ఇక బతుకమ్మ వేడుక తెలంగాణకే హైలెట్‌గా నిలుస్తుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎక్కడెక్కడికో వెళ్లిన వారు సైతం దసరా పండుగకు సొంత ఊళ్లకు చేరుకుంటారు. ఇదిలా చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. పండుగ పూట కొత్త చీర కట్టుకోవాలని ప్రతి ఆడబిడ్డ ఆశపడుతుంది. అయితే ఆర్థిక పరిస్థితి అనుకూలిస్తే.. కుటుంబం అంతా దసరా పండుగకు కొత్త బట్టలు తీసుకుంటారు. లేదంటే తల్లిదండ్రులు ఊరుకుని పిల్లలకు కొత్త బట్టలు కొంటారు. కానీ పండుగ నాడు ఆడబిడ్డ కొత్త చీర కట్టుకుంటేనే అందం. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో

మిగతా 2 లో



## బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ పార్టీకి అధినేత, మాజీ సీఎం కేసీఆరే సుప్రీం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీ సుప్రీందేనని స్పష్టం చేశారు. లండన్‌లో పర్యటిస్తున్న మాజీమంత్రి హరీశ్ రావు బీఆర్ఎస్ కార్యకర్తలతో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు సేవ చేయడమే తనకు కేసీఆర్ నేర్పించారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే తాను రాజకీయాలు చేశానని...

..మిగతా 2 లో

- - బీఆర్ఎస్ కార్యకర్తలతో హరీశ్ రావు
- - లండన్‌లో పర్యటిస్తున్నారు
- - సేవ చేయడమేకేసీఆర్ నేర్పించారు
- - కేసీఆర్ డైరెక్షన్‌లోనే రాజకీయాలు
- - ప్రజలకు మంచి చేయడమే తెలుసు
- - మేడిగడ్డ కృంగితే కాంగ్రెస్ రాద్ధాంతం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కవిత

- కల్వకుంట్ల ఫ్యామిలీ పాలిటిక్స్
- కవితను పార్టీ నుంచి సస్పెండ్
- ఈ వార్ మరింత హీటెక్కింది
- మాజీమంత్రి హరీశ్ రావుపై విమర్శలు
- త్వరలోనే జూబ్లీహిల్స్ లో బైపోల్
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ
- జూబ్లీహిల్స్ బరిలో తెలంగాణ జాగృతి



2 లో




## రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం అవ్వండి

- పారిశ్రామికవేత్తలతో మంత్రి శ్రీధర్ బాబు
- సౌత్ ఇండియన్ బిజినెస్ అచీవర్స్ అవార్డ్
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి
- తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తోంది
- జనాభా పరంగా తెలంగాణ 12వ స్థానం
- జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం
- రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:'** రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం కావాలని గల్ఫ్ పారిశ్రామికవేత్తలు, ప్రవాస భారతీయులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆహ్వానించారు. 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ వీకెండ్ – దుబాయి 2025'లో భాగంగా

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
06.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రూ.27,116 లకు లడ్డును దక్కించుకున్న జనగల ముత్యాలు

**మునుగోడు, విశాలభారతి:** చొల్లేడు గ్రామంలోని శుక్రవారం 1.వ వార్డు లో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వరుని లడ్డును రూ.27,116 కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జనిగల ముత్యాలు రేణు దంపతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాధగోని ప్రసాద్ మాదాసు సతీష్ కదిరి అశోక్ అనిల్ బొడ్డు మహేష్ భైరవండ సతీష్ నరేష్ కొంపల్లి శ్రీశైలం వాలే హరీష్. శివ తదితరులు పాల్గొన్నారు.



# నేను మళ్లీ సీఎం ఐతా..!

కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి పదేళ్లు గడిచింది.. మరి అది అమలు జరిగిందా అనేది మీరే ఆలోచించుకోవాలని టీచర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతీ పల్లెకు జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులేనన్నారు. పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదు ..2017 నుంచి టీచర్ల నియామకాలు జరగలేదు ..మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేవలం 55 రోజుల్లో 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి చేశామన్నారు. విద్యను లాభసాటి వ్యాపారంగా మార్చుకుని ఆధిపత్యం చెలాయించాలని ఆనాటి పాలకులు ప్రయత్నించారన్నారు.

తెలంగాణ పునర్నిర్మాణంలో మీ సేవలు అవసరమని టీచర్లకు రేవంత్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్న 10 వేల పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసినవారు. టీచర్లకు జీతాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు..

మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో స్వయం సహాయక సంఘాలకు నిర్వహణ బాధ్యత అప్పగించామని.. ప్రతీ ఏటా 130 కోట్లు స్కూల్స్ నిర్వహణకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. చదువొక్కటే పేదల తల రాతను, రాష్ట్రం తలరాతను మారుస్తుందన్నారు.

- గురుపూజోత్సవంలో సీఎం రేవంత్
- విద్యా శాఖనునా దగ్గర పెట్టుకున్నా
- పేద పిల్లలు బాగుపడుతున్నారు
- విద్యాశాఖ బాడుపడుతుంది
- సమస్యలు అర్థం చేసుకుంటున్నా
- పదేళ్లలో విద్యా శాఖ అస్తవ్యస్తం
- 2017 నుంచి నియామకాలు జరగలేదు
- టీచర్లు అంటే ఒక కుటుంబ పెద్ద



టీచర్లు అంటే ఒక కుటుంబ పెద్దగా భావించండి..పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలతో కలసి ఉపాధ్యాయులు భోజనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా తీర్చిదిద్దుదామని ప్రతినబూనుదామని.. ప్రపంచ దేశాలతో పోటీ పడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దుదామన్నారు.

తెలంగాణకు ఒక నూతన ఎడ్యుకేషన్ పాలసీ అవసరం .. ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించేందుకు ఓకే కమిటీని నియమించామని తెలిపారు. పునాది బలంగా ఉన్నప్పుడే ఎన్ని అంతస్తులైనా కట్టొచ్చునని.. విద్య విషయంలోనూ పునాది బలంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

వరల్డ్ బెస్ట్ మోడల్ గా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నాం ..నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్ గా ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. విద్యార్థుల భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్తు ఆ భవిష్యత్తును మీ చేతుల్లో పెడుతున్నా మీరు, నేను కలిసి తెలంగాణను పునర్నిర్మించుకుందాం.. ఇందుకు అందరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులతో కలిసి రేవంత్ భోజనాలు చేశారు.

# ఆడబిడ్డలకు దసరా కానుక

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాలు బతుకమ్మ పండగకు ఉచితంగా చీరలు పంపిణీ చేసేవి.

ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు బతుకమ్మ సందర్భంగా చీరలు పంచేందుకు రెడీ అయ్యింది. ఈసారి బతుకమ్మ పండుగ సందర్భంగా రేవంత్ సర్కార్ తెలంగాణ ఆడబిడ్డలకు రూ. 1600 రూపాయల ఖరీదు చేసే.. రెండు అందమైన చీరలను ఉచితంగా పంచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద తెలంగాణలోని మహిళలకు వీటిని పంచనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా ఒక్కో మహిళకు రెండు చీరలు పంపిణీ చేయనుంది. ఒక్కో చీర ఖరీదు రూ. 800. ఇప్పటికే వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా మహిళలకు బతుకమ్మ చీరల పేరుతో ప్రభుత్వం చీరలు పంపిణీ చేసింది. అయితే ఆ చీరలు చాలా నాసిరకంగా ఉండేవి. దీంతో చాలా మంది వాటిని

- బతుకమ్మ వేడుక తెలంగాణకే హైలెట్
- దసరా కూడా పెద్ద పండుగ
- సొంత ఊళ్లకు చేరుకుంటారు
- ఆడబిడ్డ కొత్త చీర కట్టుకుంటుంది
- బతుకమ్మకు ఉచితంగా చీరలు
- రూ.1600 విలువ చేసే చీర





తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదు. ఒకవేళ తీసుకున్నా.. వినియోగించేవారు కాదు. పండుగ కానుక పేరు చెప్పి ఇంత నాసిరకం చీరలు పంపిణీ చేయడం ఎందుకు అనే విమర్శలు కూడా వచ్చాయి.

వీటిని దృష్టిలో పెట్టుకున్న రేవంత్ సర్కార్.. ఈసారి ఆడబిడ్డలకు మంచి నాణ్యమైన చీరలు పంపిణీ చేసేందుకు రెడీ అవుతోంది.

దీనిలో భాగంగా ఒక్కొక్కటి 800 రూపాయల విలువ గల రెండు నాణ్యమైన చీరలు అందిచేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరలు పంపిణీ చేయనున్నారు. ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించింది సర్కార్. చీరలు చాలా అందంగా.. ఎంతో మన్నికగా ఉన్నాయని అంటున్నారు. రేవంత్ సర్కార్ పంపిణీ చేయబోయే చీరల కోసం ఆడవారు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈనెలలోనే వీటి పంపిణీ ప్రారంభం కానుంది.

# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

(మొదటి పేజీ తరువాయి)

మేడిగడ్డ మూడు పిల్లర్లు కృంగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మాజీమంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది అని నిలదీశారు. వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ ఉండదని... ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని చెప్పుకొచ్చారు. ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు నిలదీశారు.

మరోవైపు తన కుమార్తె ఉన్నత చదువుల అడ్మిషన్ కోసం లండన్‌లో ఉన్న మాజీమంత్రి హరీశ్ రావు అంబేద్కర్ హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.'బాబాసాహెబ్ తన విద్యార్థి రోజుల్లో ఒకప్పుడు నివసించిన లండన్‌లోని అంబేద్కర్ హౌస్‌ను సందర్శించాను. సమానత్వం, న్యాయం, సాధికారత ఇప్పటికీ ప్రతిధ్వనించే ఈ చారిత్రాత్మక ప్రదేశంలో ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పించాను. సమ్మిళిత భారతదేశం, న్యాయమైన ప్రపంచాన్ని నిర్మించడంలో ఆయన ఆదర్శాలు మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి'అని మాజీమంత్రి హరీశ్ రావు కొనియాడారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత ఈరోజు మీడియాతో మాట్లాడారు. తాను పార్టీ సభ్యత్వాని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్టుగా ప్రకటించారు. ఈ క్రమంలోనే హరీష్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావు టార్గెట్‌గా తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు చూస్తున్నారని హరీష్ రావు, సంతోష్ కుమార్ టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణం చేసిన సమయంలో... రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుని హరీష్ రావు సరెండర్ అయిన తర్వాత తనపై కుట్రలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. అప్పటినుంచే తమ కుటుంబాన్ని విడిగొట్టాలనే ప్రయత్నాలు మొదలయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారా? లేదా? అనేది వారు సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వంలోనైనా ముఖ్యమంత్రులు నిర్ణయాలు తీసుకుంటారని, కింద ఉన్న మంత్రులు వాటిని అమలు చేస్తారని హరీశ్ రావు అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ విధానపరమైన నిర్ణయం తీసుకున్నారని... దానికి ఎగ్జిక్యూషన్ చేయాల్సిన మంత్రి ఎవరు? అని మాజీమంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రాజెక్టులు డిసైడ్ చేసినప్పుడు మంత్రి ఎవరు?, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు స్థలం మార్చినప్పుడు మంత్రి ఎవరు?, వివరాలు– టెక్నికల్ అంశాలు చూసుకోవాల్సింది ఎవరు? అని కవిత ప్రశల వర్షం కురిపించారు. హరీష్ రావుతో మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగంగానే రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇవన్నీ మాట్లాడలేదని... కేసీఆర్‌పై నిందలు వేయడవే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేటీఆర్‌తో బాగున్నట్టుగా హరీష్ రావు, సంతోష్ రావులు నటించవచ్చని... వాళ్లు తమ కుటుంబ మంచి కోరుకునే వాళ్లు కాదని, తెలంగాణ మంచి కోరుకునే వాళ్లు కాదని, కేసీఆర్ మంచి కోరుకునే వాళ్లు కాదని ఆరోపించారు. వాళ్లను దూరం పెట్టి... బీఆర్ఎస్‌లో హార్డ్ కోర్ నాయకులను దగ్గరకు తీసుకుని ప్రజల్లోకి వెళితేనే బీఆర్ఎస్ బతుకుతుందని, తమ నాన్న పేరు బాగుంటుందని అన్నారు. హరీష్ రావు, సంతోష్ రావుల వల్లే కాళేశ్వరం విషయంలో కేసీఆర్ మరక అంటుకుందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు.

'కేసీఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచి హరీష్ రావు వెనకాలే ఉన్నారని ఆయన మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. కానీ కేసీఆర్ వెంట హరీష్ రావు డే వన్ నుంచి లేరు. టీడీపీ నుంచి కేసీఆర్ బయటకు వస్తుంటే... డిప్యూటీ సీఎం ఎందుకు వదులుకోవాలి, రిస్క్ ఎందుకు అని మాట్లాడారు. కోటి రూపాయలు తీసుకుని వ్యాపారం చేసుకుందామని ఎక్కడికో వెళ్లారు. టీఆర్ఎస్ పెట్టిన తర్వాత 10నెలల తర్వాత పార్టీలోకి వచ్చారు. అయితే కేసీఆర్ పెద్ద మనసుతో దగ్గరకు తీసుకుని ఎమ్మెల్యే కాకముందే మంత్రి పదవి వచ్చేలా చేశారు... అన్ని రకాల ఆదుకున్నారు...అన్ని చేశారు. టీఆర్ఎస్‌కు చెడ్డ పేరు రావడంతో హరీష్ రావు పోయి రాజశేఖరరెడ్డిని కలవలేదా?. అలాంటి వాళ్లు పార్టీ కష్టాల్లో ఉన్న అన్ని చోట్ల ఉన్నట్టుగా మాట్లాడుతారు... సోషల్ మీడియాలో పిల్లలు అందరూ కొత్త వాళ్లు, వాళ్లకు హిస్టరీ తెలియదు" అని కవిత అన్నారు. హరీష్ రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటరని తీవ్రంగా విమర్శించారు. ట్రబుల్ ఆయనే క్రియేట్ చేసి, దానిని పరిష్కరించినట్టుగా నటిస్తారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పెద్ద స్థాయిలో జరిగే విషయాలు తెలియదని, అది వారి తప్పుకాదని అన్నారు. చాలా మందికి చాలా హిడెన్ అజెండాలు ఉన్నాయని ఆరోపణలు చేశారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కవిత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణను కల్వకుంట్ల ఫ్యామిలీ పాలిటిక్స్ షేక్ చేస్తున్నాయి. కవితను పార్టీలో నుంచి సస్పెండ్ చేయడంతో.. ఈ వార్ మరింత హీటెక్కింది. తనను పార్టీలో నుంచి సస్పెండ్ చేయడాన్ని సీరియస్ గా తీసుకున్న కవిత.. బీఆర్ఎస్ పార్టీకి ఈ పరిస్థితి రావడానికి మాజీమంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావే కారణమంటూ బాంబ్ పేల్చారు. అసలు కాళేశ్వరంలో అవినీతికి హరీశ్ రావే కారణమంటూ ఘాటు విమర్శలు చేశారు. ఈ చర్యతో కవితను పార్టీలో నుంచి బీఆర్ఎస్ గెంటేశారు. దాంతో మరోసారి బయటకు వచ్చిన కవిత.. హరీశ్ రావు, సంతోష్ రావును మళ్లీ టార్గెట్ చేశారు.. అంతేకాదు.. వారిపై సంచలన ఆరోపణలు చేస్తూనే.. కేసీఆర్, కేటీఆర్ అప్రమత్తంగా ఉండాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. దాంతో ఇకమీదట కవిత ఏం చేయబోతుందనేది మాత్రం ఆసక్తికరంగా మారింది. ఆలోపే బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ ఇచ్చేందుకు కవిత రెడీ అవుతున్నట్టు ప్రచారం సాగుతోంది.

త్వరలోనే జూబ్లీహిల్స్ లో బైపోల్ జరగబోతోంది. అక్కడ గెలిచేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, అటు బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. జూబ్లీహిల్స్‌లో సిట్టింగ్ సీటును నిలుపుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. అయితే జూబ్లీహిల్స్‌లో గెలిచి.. బీఆర్ఎస్ కు షాక్ ఇవ్వాలని అధికార పార్టీ లెక్కలు వేసుకుంటోంది. ఇప్పటికే నియోజకవర్గంలో మంత్రులు సుడిగాలి పర్యటనలు చేస్తూ.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బాధ్యతలను కొందరు మంత్రులకు సైతం అప్పగించేశారు. అటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా జూబ్లీహిల్స్‌లో వరుస పర్యటనలతో ఎన్నికల హీట్ పెంచేశారు.

మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా మాగంటి గోపినాథ్ ఫ్యామిలీ మెంబర్ కు టికెట్ ఇచ్చేసి.. సెంటిమెంట్ ను వర్కవుట్ చేసుకునే పనిలో బిజీబిజీగా ఉంది.. అయితే ఇప్పుడు గులాబీ పార్టీకి షాక్ ఇచ్చేందుకు ఎమ్మెల్సీ కవిత రెడీ అయ్యారని తెలుస్తోంది. పార్టీలో నుంచి సస్పెండ్ అయ్యాక.. జూబ్లీహిల్స్ బరిలో తెలంగాణ జాగృతి పోటీ చేస్తే ఎలా ఉంటుందనే కోణంలో సమాలోచనలు చేస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది..

ఇక బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక.. కవిత కొత్త పార్టీ పెడుతారని ప్రచారం సాగుతోంది. కవిత కొత్త పార్టీపై రకరకాల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. దీపావళికి కొత్త పార్టీ ప్రకటన ఉండొచ్చని అంటున్నారు. ఆలోపు జూబ్లీహిల్స్ లో పోటీకి దిగితే తనకు మరింత లాభం జరిగే అవకాశం ఉందని కవిత లెక్కలు వేసుకుంటున్నారు. జూబ్లీహిల్స్‌లో దాదాపు 4 లక్షల ఓట్లు ఉన్నాయి. ఇందులో ముస్లింల ఓట్లే లక్షాన్నర దాకా ఉన్నాయి. అయితే జూబ్లీహిల్స్ పేరుకే క్లాస్ నియోజకవర్గం కానీ.. అక్కడ మాస్ ఓటర్ల శాతమే ఎక్కువ. ఇప్పటికే కవితకు మాస్ పబ్లిక్‌లో మంచి పాపులారిటీ ఉంది.

గతంలో కవిత బతుకమ్మ, తెలంగాణ జాగృతి పేరుతో జూబ్లీహిల్స్‌లో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇవన్నీ ఇప్పుడు తనకు కలిసి వస్తాయని ఆమె లెక్కలు వేసుకుంటున్నారట. గెలవడం కష్టమే కానీ.. గెలుపు ఓటములను మాత్రం తప్పక ప్రభావం చేస్తామని భావిస్తున్నారట. ఒకవేళ అదృష్టం బాగుండి గెలిస్తే మాత్రం.. తన పవరెంటో ఒక్క తెలంగాణ మాత్రమే.. దేశం మొత్తం చూస్తుందని అనుకుంటున్నారట. అందుకే కవిత జూబ్లీహిల్స్‌లో పోటీపై తెగ అసక్తి చూపిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది..

మొత్తంమీద కవిత జూబ్లీహిల్స్‌లో పోటీకి దిగితే.. గులాబీ పార్టీకి డ్యామేజ్ తప్పదనే టాక్ వినిపిస్తోంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకును కవిత కొల్లగొడతారని అంటున్నారు. ఒకవేళ కవిత పోటీలోకి దిగితే.. ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తారు.. కవిత ఎన్నికల బరిలో నిలబడతారా అని కేసీఆర్ ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ కవితే రంగంలోకి దిగితే మాత్రం.. బీఆర్ఎస్ వర్సెస్ కవిత అన్నట్టుగా సీన్ మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అటు కవిత పోటీకి దిగితే.. ఏం చేయాలనే దానిపై కాంగ్రెస్, బీజేపీలు కూడా ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ బీసీ నేతకు టికెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. కాంగ్రెస్ టికెట్ రేసులో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే కవితే రంగంలోకి దిగితే మాత్రం కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థిని మార్చిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మొత్తంగా కవిత పోటీకి దిగితే మాత్రం.. జూబ్లీహిల్స్ బైపోల్ మరింత హీటెక్కడం ఖాయమంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

## రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం అవ్వండి



- పారిశ్రామికవేత్తలతో మంత్రి శ్రీధర్ బాబు
- సౌత్ ఇండియన్ బిజినెస్ అచీవర్స్ అవార్డ్
- జనాభా పరంగా తెలంగాణ 12వ స్థానం
- జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం
- రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

యూఏఈలో జరిగిన సౌత్ ఇండియన్ బిజినెస్ అచీవర్స్ అవార్డు (సైబా)ల ప్రదానోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ పురోగతిని భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తోందని అన్నారు.

"భౌగోళిక విస్తీర్ణంలో 11, జనాభా పరంగా తెలంగాణ 12వ స్థానంలో ఉంది. అయినా దేశ జీడీపీలో మా వాటా 5 శాతం కంటే ఎక్కువే. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతంగా నమోదయ్యింది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ" అని శ్రీధర్ బాబు తెలిపారు. గత 18 నెలల్లో తెలంగాణ లైఫ్ సైన్సెస్, ఈవీ, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఏఐ, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో రూ. 3.28 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందని ఆయన చెప్పారు.

ఎలీ లిల్లీ లాంటి అనేక ప్రపంచ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా మార్చుకున్నాయని మంత్రి పేర్కొన్నారు. యూఏఈ పెట్టుబడిదారులు ఇప్పటికే రూ. 2వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారని, ఇది తెలంగాణ - దుబాయ్ మధ్య రోజురోజుకీ బలపడుతున్న వాణిజ్య సంబంధాలకు చిహ్నమని అన్నారు.

"ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారిని మేము కేవలం వ్యాపారవేత్తలుగా చూడటం లేదు. మా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామిగా పరిగణిస్తున్నాం. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, డిజిటల్ ఎకానమీ, స్మార్ట్ మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, లాజిస్టిక్స్, వేర్ హౌజింగ్, ట్రేడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఈవీ, ఏరో స్పేస్, డిఫెన్స్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో పెట్టుబడుల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి" అని శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని, తెలంగాణతో కలిసి పనిచేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
06.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## పూజల్లో పాల్గొన్న కావ్య కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్, విశాలభారతి :**
విగ్నేశ్వరుడు దీవెనలు అందరికీ ఉండాలి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గం లోని సీతాఫల్మండి డివిజన్లోని మధుర నగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాలలో కంటెస్టెంట్ కార్పొరేటర్ అభ్యర్థి మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో కావ్య కిషన్ రెడ్డి పలు విగ్నేశ్వరుని మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుర నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బ్రహ్మచారి, రాజు సాగర్, వనిష్, శైలేందర్, హనుమంతు ముదిరాజ్,సౌజన్య, నాగరాణి, శోభారాణి, యాదమ్మ, రాజు యాదవ్, సత్యనారాయణ, కొమురయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## వికసిత భారత్ కోసం బలమైన అడుగు

**తొర్రూర్, విశాలభారతి:**
రేంద్రమోదీ తొర్రూర్ అర్బన్ బిజెపి మండల శాఖ తొర్రూర్, అర్బన్ బిజెపి మండల అధ్యక్షుడు ఫైండ్లరాజేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో మన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పాలాభిషేకం చేయడం జరిగింది .పాలు మందులు విద్యా వస్తువులు 0%, ట్రాక్టర్లు, ఇరిగేషన్ పరికరాలు –5% 3 బైకులు కార్లు ఆటోలు –28% నుంచి 18% తగ్గింపు 4 MSME లు & స్టార్ట్ అప్ కంపెనీలకు –సులభ రిజిస్ట్రేషన్ & వేగవంతమైన రిఫండ్లు రైతు నుండి విద్యార్థి వరకు వ్యాపారి నుండి వినియోదారులు వరకు అందరికీ ఊరట నిచ్చే సంస్కరణలు. ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు .. వికసిత భారత్ కోసం బలమైన అడుగు ఈ యొక్క కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్ ,జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, మంగళపల్లి యాకన్న, అలిసేరి నిమ్మల సంపత్, రవిబాబు,జలగం రవి,గడ్డల శేఖర్,సిహెచ్ విజయకుమార్, శ్రీనివాస చారి,రాయపురం రాజ్ కుమార్, గంధం రాజు, చలపతి రాజు, శివ గణేష్ నూకల నవీన్, శీలం శ్రీనాథ్,నరుకుటి సాకేత్, తూర్పాటి సునీల్, కొంపెల్ల హరీష్,రామ్మూర్తి,సర్వీ వెంకటేష్,కేవ్ సింగ్,బలందర్ సింగ్,నిఖిల్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## బాలాపూర్ విఘ్నేశ్వరుడుకి ప్రత్యేక పూజలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
తెలంగాణనే లో ప్రసిద్ధి గాంచిన దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు బాలాపూర్ విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజ మరియు హారతి కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆయన చేతుల మీదుగా మహా విఘ్నేశ్వరుడికి హారతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి కృప కటాక్షలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధల తో లంబోదరుడు తమ పూజలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా లడ్డు అంటే బాలాపూర్ అంటే లడ్డు అనే విధంగా ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణనాథుడు స్వామి వారి చల్లని ఆశీస్సులతో దీవెనలతో దేశం శాంతి మరియు సుభిక్షంగా ఉండాలని ఆయన మనసారా ఆకాక్షించడం జరిగింది. తీసుకోవాలనప్రజలందరం పండుగను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ మరియు డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## స్పిరిట్ మూవీ పోస్టర్ రిలీజ్ చేసిన ఎమ్మెల్యే

**కూకట్ పల్లి విశాలభారతి:**
'సరికొత్త కథతో తెరకెక్కిన సినిమా స్పిరిట్ హర్రర్ జోనర్లో మంచి కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది.అందులోనూ ఒక సాధారణ రైతు మహిళ ధైర్యం చేసి తను చిన్ననాటి కలని నెరవేర్చుకుంటూ తన జీవనాధారమైన పశువుల్ని పొలాన్ని కూడా అమ్మి తీసింది అంటే ఆమె పట్టుదలను అభినందించ తగ్గ విషయం అని ఎమ్మెల్యే అన్నారు.స్పిరిట్ మూవీ పోస్టర్ని లాంచ్ చేసిన మాధవరం నరసమ్మ వెంకటేశ్వర్లు కు అభినందనలు తెలుపారు. సినీ ప్రేక్షకులు ఈ సినిమాను చూసి ఆదరించాలని అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రొడ్యూసర్ రైతు నరసమ్మ మాట్లాడుతూ 8త్ వండర్ సినిమాస్ లో మేము తీసిన స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' సినిమా సెన్సార్ కూడా పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. సెప్టెంబర్ 26న లేదా అక్టోబర్ లేదా 3 న ఈ సినిమాను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్తూ ఈ సినిమాలో. రవిబాబు, సత్యప్రకాష్ చిత్రం శ్రీను, ప్రధాన పాత్రలో నటించారు చెప్తూ సినిమాకు దర్శకత్వం సిహెచ్. వెంకట రవీంద్రనాథ్ ఎంఎస్., సంగీతం సంతోష్ కావల, సినిమాటోగ్రఫీ పి. భర్త రాజు కమల్, ఎడిటర్ కెవివై పాపారావు వ్యవహరిస్తున్నారు అని చెప్పారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ లక్ష్మయ్య (80) అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బీఎన్ రెడ్డి ట్రస్ట్ ఛైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ . 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళల అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ల జోగిరెడ్డి , కంబాలపల్లి మల్లారెడ్డి , బండి అలెగ్జాండర్, బర్ల మల్లేష్, జెనిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి

**కల్లూరి మల్లేశం**
**సి ఐ టి యు జిల్లా కార్యదర్శి**




**చౌటుప్పల్, విశాలభారతి:**
60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పదివేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున చౌటుప్పల్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ మరియు మండల 5వ మహాసభ స్థానిక సి ఐ టి యు కార్యాలయంలో జరిగింది.ఈ మహాసభకు బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ పెడరేషన్ జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై కల్లూరి మల్లేశం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6వేల కోట్ల రూపాయలను వెంటనే వెల్ఫేర్ బోర్డు కు జమ చేయాలని,11 రకాల సంక్షేమ ఫలాలను కార్మికులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమా లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని దిన్ని రద్దు చేసి ప్రభుత్వం ద్వారా అందించాలని డిమాండ్ చేశారు.సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఒక్కరికి 3300 రూపాయలు ఇస్తున్నారని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 464 కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డులో దరఖాస్తు చేసిన వారికి ప్రాథమిక విచారణ చేసి గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి ఇవ్వాలన్నారు.భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికుల పై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న15 రోజుల్లో క్లెయిమ్ లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కళకుంట్ల శివ అధ్యక్షతన జరిగిన ఈ మహా సభలో సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం. నందీశ్వర్, బత్తుల దాసు,భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు గుణమోని రాములు తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**స్నేహ యూత గౌరవ అధ్యక్షులు పెసరు సురేందర్ రెడ్డి**

**తిరుమలగిరి,విశాలభారతి:**
తొండ గ్రామంలోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో కొలువైన గణనాధుని మండపంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వ్యవస్థాపకులు పెసరు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో తొండ గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఆయుర్ ఆరోగ్యాలతో మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ చాంద్ పాషా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి చాపల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు చిత్తలూరి మహేందర్ ,చెన్నబోయిన కొమురెల్లి ,ఎర్రగట్టు మధు, బాష్పాల మహేందర్, ఈ రెంటియకన్న, చిత్తలూరి మల్లికార్జున్ ,ఎల్లంల నరేష్, ఎర్రగట్టు నరేష్ ,చెన్నబోయిన గణేష్ ,యూత్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# రూ.1 లక్షా రూపాయలు పలికిన లడ్డు



- **క్రైవసం చేసుకున్న శ్రీ సాయిరాం నగర్ కాలనీ వాసులు**
- **నల్లబోలు సుజాత - మహిపాల్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయిరాం నగర్ కాలనీలో ప్రతిష్టించిన గణేష్ నిమజ్జనం శుక్రవారం భక్తులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. 9 రోజుల పాటు నవరాత్రులు నిత్య పూజలు అందుకున్న వినాయకునికి పెద్ద ఎత్తున వీడ్కోల్ పలికారు. కాలనీ వాసులు కలిసి ఊరేగింపుగా తీసుకువెళ్తూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో నల్లబోలు సుజాత – మహిపాల్ రెడ్డి దంపతులు రూ.1 లక్షా రూపాలకు లంబోదరుడి లడ్డును దక్కించుకున్నారు. కాలనీలో ట్రాక్టర్ సహాయంతో వినాయకున్ని ఊరేగింపు చేశారు. ఇంటింటా ప్రత్యేక పూజలు అందుకున్న బోజ్జవినాయకుడికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. బ్యాండ్ వాయిధ్యాలతో ఆట పాటలు, డ్యాన్సులు, నృత్యాలు, కొలహాటాలు, భజనలు, పండరి భజనలు భక్తి భావాలతో ఆడ, మగ చిన్నారులు, మహిళల కేరింతల మధ్య శ్రీ సాయిరాం నగర్ కాలనీ వాసులు నిమజ్జనం నిర్వహించారు. అంతకు ముందు అన్నదానం నిర్వహించారు. భక్తులకు పులిహోర, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం వినాయకుడిని అంగరంగ వైభవంగా ఆట, పాటలతో శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన ఉత్సవాల్లో శ్రీ సాయిరాం నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎన్పిడిసిఎల్ ఏఈ అసోసియేషన్ సెక్రటరీగా దిలీప్ కుమార్



**తొర్రూర్, విశాలభారతి:**
మహబూబాద్ జిల్లా తొర్రూర్ ప్రాంతానికి చెందిన మడిపెద్ది దిలీప్ కుమార్ పీజీ ఎన్పీడీసీఎల్ ఏఈ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈనెల రెండవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నాలుగు కంపెనీల ఎన్నికలు జరగగా శుక్రవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో టీజీడీసీఎల్ కంపెనీ సెక్రటరీగా మడిపెద్ది దిలీప్ కుమార్ విజయం సాధించారు ఇతను ప్రస్తుతం గొర్రెకుంట ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా నవీన్ జగిత్యాల ఏఈగా,జాయింట్ సెక్రటరీగా సిహెచ్.నవీన్ నయీమ్ నగర్ ఏఈగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు.సమస్యలపై పరిష్కారం పై దృష్టి సాధిస్తామని అన్నారు.తమపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అధికారులు,పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**తిరుమలగిరి,విశాలభారతి:**
ఉపాధ్యాయుడు కొత్తగట్టు మల్లన్న సారథ్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీను తో పాటు, తన తోటి ఉపాధ్యాయులు చెల్కపల్లి వెంకన్న , జానయ్య ను శాలువా మరియు పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగట్టు మల్లన్న మాట్లాడుతూ దామెర శీను ప్రధానోపాధ్యాయుడిగా ప్రభుత్వ పరంగా కాక తన స్కూల్లో చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులను, రాజకీయ నాయకులను, మేధావులను మరియు దాతల సహాయ సహకారంతో విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో కృషి చేస్తున్నారని కొనియాడారు అదేవిధంగా ఇటి కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న , పార్టీ నాయకులు కడెం లింగన్న , %దీ=హా% పార్టీ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు కందుకూరి ప్రవీణ్, చేను శ్రీనివాస్ ,ఎండి ఖాసిం, భూక్య విజయ నాయక్, పోరెల్ల లక్ష్మయ్య, పులిమామిడి బిక్షం, ఎన్. రమేష్ కామ్రేడ్, పులిమామిడి సోమన్న, సంగపాక రవి, పల్లీల రంజిత్, కడెం మల్లయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





# దంతాల పరిరక్షణపై పిల్లలకు అవగాహన

**కూకట్ పల్లి విశాలభారతి:**
దంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ అన్నారు. భాగ్యనగర్ కాలనీలో ఇటీవల ప్రారంభమైన వీ రూట్ డెంటల్ క్లినిక్ ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ నోటి పరిశుభ్రతను పట్టించుకోకపోవడంతో పొట్ట, ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరమని ఆయన అన్నారు. నోరు బాగుంటే జబ్బులు దూరమవుతాయని పేర్కొన్నారు.సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలో చికిత్సలు అందించాలని క్లినిక్ నిర్వాహకురాలు స్రవంతికి తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యనిర్వక అధ్యక్షుడు బ్రహ్మేంద్రరావు, విష్ణుమూర్తి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పులి మోహన్, కృష్ణ, నామాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

**వాజేడు, విశాలభారతి:**
మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో గత 15 సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో బాధపడుతున్న గిరిజనుల సమస్యను స్థానిక భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో గ్రామంలో 25 పోలు విద్యుత్ వైర్లు అమర్చడానికి సుమారు 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన నిధులతో శుక్రవారం వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాలనీవాసుల విద్యుత్ సమస్య పరిష్కారం చెయ్యడంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లాడ ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల మాజీ అధ్యక్షులు సీతారామరాజు, నాయకులు అనుముల సంజీవ,యలం రామకృష్ణ విద్యుత్



# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు.శుక్రవారం యాచారం మండలం మాల్ గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ ఐక్యత,భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై ఉయ్యాల మధు,ఇందిరమ్మ కాలనీవాసులు,భగత్ సింగ్ యూత్ సభ్యులు,మాల్ గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ. 3 లక్షలు పలికిన గణేశ్ లడ్డూ

**సికింద్రాబాద్, విశాలభారతి:**
వారాసిగూడలో సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద పూజలు ఘనంగా జరిగాయి. బజరంగ్ అవెన్యూ అపార్ట్మెంట్లో ఏర్పాటు చేసిన వినాయకునని గురువారం రాత్రి ట్యాంక్ బండ్‌కు నిమజ్జనానికి తరలించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు మద్దెర్ల సృజన్‌కుమార్, సాత్విక్,శివ,సాయి, ప్రశాంత్,పవన్ తదితరులు పాల్గొన్నారు. వారాసిగూడ భజరంగి బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుని మండపం వద్ద 5కిలోల లడ్డూ వేలం పాట లక్కీడ్రా నిర్వహించారు.రైల్వే విశ్రాంత ఉద్యోగి వంగల భాగ్య లక్ష్మీ సుధాకర్ దంపతులు లడ్డూను వేలం పాటలో లక్కీ డ్రా ద్వారా కైవసం చేసుకున్నారు.అలాగే కాంచిపురం,సంజీవపురం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాట జరిగింది. నడిమెట్టి సత్యనారాయణ లక్షా పదమూడు వేల రూపాయలకు లడ్డూను వేలం పాటలో స్వంతం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో అధ్యక్షుడు చింతల రాజేందర్, కమిటీ సభ్యులు జగన్,


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
06.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



GST స్లాబ్ లలో మార్పులు చేసి సామాన్య మధ్యతరగతి ప్రజలకు మంచి మేలు చేసే విధనమైన నిర్ణయాలు తీసుకొన్న సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్ ఆధ్వర్యంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పాలాభిషేకం కార్యక్రమాని నార్సింగి చౌరస్తా అంబేద్కర్ బొమ్మ దగ్గర చేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా రాష్ట్ర నాయకులు టి ఆంజన్ కుమార్, మెండే నాగేష్, దుద్దాలా లక్ష్మీనారాయణ, బిక్షపతి, జి. శివరాజ్, బి. కిరణ్ కుమార్ గారు, ఎన్. రాజేందర్ వెంకటేష్ , జైపాల్ రెడ్డి, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి

**హైదరాబాద్, విశాలభారతి:**
ఇస్లాం మతస్థాపకుడైన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే ఈద్ ఎ మిలాద్ ఉన్న నబీ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైందని మాగంటి దిశిర అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండగ ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొన్నారు . కార్యక్రమ నిర్వాహకులు పూల బొకే, శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేదలకు విరాళాలు ఇవ్వడం, దానం చేయడం ఈ పండుగలో ముఖ్య భాగమన్నారు. అజ్ఞానంతో అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి ఆధునిక తరానికి జ్ఞాన కాంతులతో సన్మార్గం చూపిన యోధుడు ఈ లోకం వీడి దాదాపు 1450 ఏళ్లకు పైగా అవుతున్న ఆ మహనీయుని బోధనలు ఇప్పటికీ మన వద్ద సురక్షితంగా ఉన్నాయన్నారు. ఆ మహనీయుడు చెప్పినవి నేటి తరం ఆచరించగలిగితే ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.



# భూభారతిని ప్రారంభించిన ఎమ్మెల్యే



## కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, విశాలభారతి:**
వలిగొండ పట్టణ కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి కార్యాలయంను శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బత్తిని వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, పట్టణ ప్రజలు, రైతులు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “భూభారతి కార్యాలయం ద్వారా భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు, పత్రాల ధృవీకరణ, రైతులకు అవసరమైన భూమి వివరాలు త్వరితగతిన, పారదర్శకంగా అందుతాయి. ఈ కేంద్రం వల్ల ప్రజలు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే సౌకర్యాలను పొందగలరు” అని పేర్కొన్నారు. అలాగే, భూముల రక్షణ, రైతుల హక్కుల పరిరక్షణ, పేదల సంక్షేమమే తమ లక్ష్యమని, కృషి చేసే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భూభారతి కార్యాలయం ప్రారంభాన్ని అభినందించారు.

# జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం



**సికింద్రాబాద్, విశాలభారతి:**
సికింద్రాబాద్ నియోజకవర్గంలో సీతాఫల్మంటే అంబేద్కర్ విగ్రహం వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణిలు మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ లను ఐదు శాతం 18 శాతానికి తగ్గించడంతో నిత్యవసర సరుకుల ధరలు తగ్గుతాయని, అలాగే ఆర్థిక సంస్కరణలకు వెసులుబాటు కల్పించినట్లు అవుతుందని తెలిపారు.
కార్లు మొదలుకొని రిఫ్రిజిరేటర్ , టీవీల ధరలు కూడా తగ్గుతాయని, వివిధ ఉత్పత్తులపై జీఎస్టీ పన్ను శాతాన్ని తగ్గించడంతో ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చినట్టు అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికత వలన భారత్ ఎటువంటి సవాళ్లైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ఆకారం రమేష్, మేకల కీర్తి హర్ష కిరణ్ అంబా ల రాజేశ్వర్, ప్రభు గుప్తా, నరేష్, సురేష్ ముదిరాజ్, చోటా ప్రభువు, శ్రీనివాస్, శ్రీధర్ రావు హనుమంతు ముదిరాజ్, కుమారస్వామి, సంపత్, ఇంద్రన్న, దేవుడు కుమార్, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ముద్దుబిడ్డకు డైరెక్టర్ పదవి



- గత 135 సంవత్సరాల సింగరేణి చరిత్రలో మొట్టమొదటి వ్యక్తి
- పనిలో నిరంతర శ్రమ, నిబద్దత, నిజాయితీ కు దక్కిన అరుదైన గౌరవం

**మణుగూరు, విశాలభారతి :**
మణుగూరు135 సంవత్సరాల సింగరేణి చరిత్ర లో మొట్టమొదట ఆదివాసి ముద్దుబిడ్డ “ మోకాళ్ళ . తిరుమలరావు”కు డైరెక్టర్ పదవి వరించినందుకు సింగరేణి ఆదివాసి మణుగూరు ఏరియా గిరిజన సంఘం సభ్యులు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ చేరుకొని హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు సింగరేణిలో ఉన్న వివిధ రాజకీయ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు ఉన్నత అధికారులు పనిలో వారికి ఉన్న నిబద్ధత నిరంతర శ్రమ కృషి ని కొనియాడుతూ డైరెక్టర్ పదికి వన్నె తెచ్చే విధంగా ఈ పదోన్నతి ఆయనకు దక్కటం పట్ల వారు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా సింగరేణిలో పనిచేస్తున్న ఎంతో శ్రమతో నిస్వార్థంతో నిబద్ధత పనిచేసి తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ సాగిన తరుణంలో డైరెక్టర్ పదవి పొందడం చాలా సంతోషదాయకమని అన్నారు.

## అధ్యాపకులకు అభినందన

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన అధ్యాపకులను జయశంకర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అభినందించారు.
ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు అధ్యాపకులు అవార్డులు అందుకు న్నారు. హైదరాబాద్ నగరంలోని శిల్పకళా వేది కలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. విశ్వవిద్యాలయం నుంచి అవార్డు పొందిన వారిలో డాక్టర్. జె. హేమంత్ కుమార్, డాక్టర్.వై. ప్రవీణ్ కుమార్, డాక్టర్. వి. హేమలత, డాక్టర్. జె .రాజేందర్ డాక్టర్. జె. సాయి ప్రసాద్ ఉన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రే స్వయంగా పాల్గొన్న ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించడం అభినందనీయమన్నారు.



# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
ప్రపంచ దేశాల్లో నిత్యవసర వస్తువులు గగనాన్ని అంటుతున్న.. పన్ను భారంతో తమ ప్రజల వెన్ను విరుస్తున్న దేశ ప్రజలకు నిత్యవసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో జి ఎస్ టిని తగ్గించినందుకు హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ నేతృత్వంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దేశంలో పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని, పేద ప్రజలకు నిత్యవసర సరుకుల పై ఏలాంటి ఆర్థిక భారం పడకుండా



అతి తక్కువ ధరకు నిత్యవసర వస్తువులు అందించే విధంగా జి ఎస్ టీ తగ్గించడం జరిగిందని,పాలు, పనీర్, మందులు, పాఠశాల సామగ్రి, వ్యవసాయ పరికరాలు, ఎరువులు వంటి అవసరమైన వస్తువులపై 0% లేదా 5% జి ఎస్ టీ ఇది విద్యార్థులకు, రైతులకు భారీ ఉపశమనాన్ని కలిగిస్తుందదని వారు తెలిపారు. అదేవిధంగా మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కళకు ఇది శుభవార్త అని అన్నారు, ఈ నూతన సంస్కరణలు సాధారణ మధ్యతరగతి ప్రజల జీవితాన్ని బలపరచడమే కాకుండా రైతులను శక్తివంతం చేస్తూ, యం ఎస్ యం ఇ కి మద్దతు అందిస్తూ, దేశాన్ని వికసిత భారత్ 2047 వైపు వేగంగా నడిపిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో అర్బన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా నాయకులు ఉగాది ఎల్లప్ప, పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు వస్పరి వెంకటేష్, ఈటబోయిన నరసిం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మండల అధికారిగా తేజవత్ వెంకటేశ్వర్లు

**వాజేడు, విశాలభారతి:**
భారత మాజీ రాష్ట్రపతి సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవంలో భాగంగా ములుగు జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర్లును ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో విధులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నూనవత్ శ్రీకాంత్ ని ఉత్తమ జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడం జరిగింది. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ..విద్య వ్యవస్థకు చేసిన నిరంతరమైన కృషి ఫలితంగానే ఉత్తమ మండల విద్యాధికారిగా మరియు ములుగు జిల్లా సాంఘిక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు.




Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.